**102 వ అధ్యాయం**

# ١٠٢ ـ بَابُ مَا يَقُولُهُ مَنْ حَضَرَ الطَّعَامَ وَهُوَ صَائِمٌ إِذَا لَمْ يُفْطِرْ

# ఉపవాసి ముందు అన్నం సమర్పించబడితే అతను ఏం చేయాలి?

٧٣٨ ـ عن أبي هُريرة رضيَ اللهُ عنه قَالَ: قَالَ رسولُ اللهِ ﷺ: «إذا دُعِيَ أَحَدُكُمْ، فَلْيُجِبْ؛ فَإِنْ كَانَ صَائِماً فَلْيُصَلِّ، وَإِنْ كَانَ مُفْطِراً فَلْيَطْعَمْ» رواه مسلم. قال العُلَمَاءُ: مَعْنى «فَلْيُصَلِّ»: فَلْيَدْعُ، ومعنى «فَلْيَطْعَمْ»: فَلْيَأكُلْ.

738. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరినయినా విందుకు ఆహ్వానిస్తే ఆ ఆహ్వానాన్ని వారు (తప్ప కుండా) అంగీకరించాలి. ఒకవేళ పిలువ బడే వ్యక్తి ఉపవాసి అయితే అతను పిలిచేవారి కోసం దేవుణ్ణి ప్రార్థించాలి. కాని పిలువబడే వ్యక్తి ఉపవాసి కాకపోతే (లేదా నఫిల్ ఉపవాసముండి ఆ ఉప వాసాన్ని విరమించుకుంటే మాత్రం) ఆ విందుని ఆరగించాలి. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

నఫిల్ ఉపవాసాలు విరమించుకోవటానికి షరీఅత్ అనుమతినిస్తోంది. వాటిని తిరిగి నెరవేర్చవలసిన బాధ్యత కూడా ఉండదు. అనేక హదీసుల్లో వివరించబడిన దైవప్రవక్త (సల్లం) విధానం ద్వారా ఈ విషయం బోధపడుతోంది. కనుక ఎవరయినా విందుకు ఆహ్వానించినప్పుడు నఫిల్ ఉపవాసాన్ని విరమించుకొని విందు ఆరగించటం ధర్మసమ్మతమే కాని ఎవరికయినా నఫిల్ ఉపవాసం విరమించుకోవటం ఇష్టం లేకపోతే కనీసం విందుకు ఆహ్వానించిన వ్యక్తికి శుభం ప్రాప్తించాలని ప్రార్థన అయినా చేయాలి.